# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ సంపుటి: 20 సంచిక : 305 గురువారం 02, జూలై 2026 పేజీలు: 4 వెల: రూ.1

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR CELL : 8008609999


# రేవంత్.. చర్చకు నేను రెడీ.. డేట్, టైమ్ ఫిక్స్ చేయండి

రేవంత్ భాష బాధ్యతాయుతంగా లేదన్న కేటీఆర్
తెలంగాణ అభివృద్ధిపై బీఆర్ఎస్ పాలనను ప్రస్తావించిన కేటీఆర్
రాష్ట్ర అప్పులపై సీఎం తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణ
రైతు బంధు బకాయిలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బీఆర్ఎస్
ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సీఎంకు సూచన
ఏ వేదికైనా చర్చకు సిద్ధమని బహిరంగ సవాల్
ఆరోపణలు నిరూపించలేకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానన్న కేటీఆర్
ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి ఉందన్న వ్యాఖ్య
రాజకీయ విమర్శల కంటే పాలనపై దృష్టి పెట్టాలని హితవు



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (K.T.R) సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి ఇటీవల చేసిన వ్యాఖ్యలకు స్పందించాల్సిన అవసరం ఏర్పడిందని చెబుతూ కేటీఆర్ తనదైన శైలిలో ప్రతిస్పందించారు. సీఎం రేవంత్ వాడుతున్న భాష, చేస్తున్న వ్యాఖ్యలు ఒక బాధ్యతాయుత పదవిలో ఉన్న వ్యక్తికి తగిన విధంగా లేవని విమర్శించారు. పనిచేయని నాయకులే ఎక్కువగా మాట్లాడుతారని, ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన సమయంలో రాజకీయ మిగతా 2లో..



# ఖజానా పెంపుపై సర్కార్ నజర్

ఆదాయ వనరులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక సమీక్ష
లీకేజీలు అడ్డుకోవాలని అధికారులకు ఆదేశం
రాష్ట్ర ఆదాయ సమీకరణపై సీఎం సమీక్ష
బడ్జెట్ లక్ష్యాల సాధనే ధ్యేయం
హెచ్ఎండీఏ, టీజీఐఐసీలకు కీలక బాధ్యతలు
ఆదాయ మార్గాలను పెంచడంపై ప్రత్యేక దృష్టి
వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, మైనింగ్ శాఖల్లో లీకేజీలకు చెక్
కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం
ఆదాయ పెంపు పర్యవేక్షణకు ప్రత్యేక 'చేజింగ్ సెల్'
నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరిక
సంక్షేమ పథకాల్లో ఏఐ సాంకేతికత వినియోగం
అర్హుల జాబితా లబ్ధిదారులకు డీబీటీ అనుసంధానం
ఊహాజనితంగా కాకుండా వాస్తవిక బడ్జెట్ రూపకల్పన
అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయ వనరుల పెంపుదలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే బడ్జెట్‌కు అనుగుణంగా నిర్దేశించుకున్న ఆర్థిక లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలంటే రాష్ట్ర సొంత ఆదాయం గణనీయంగా పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీఎం స్పష్టం చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అందుతున్న ఆదాయ వివరాలను, భవిష్యత్తు ప్రణాళికలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఖజానాకు రావాల్సిన ప్రతి రూపాయి సకాలంలో చేరేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖాధికారులను ఆదేశించారు.

రాష్ట్రానికి పెద్ద ఎత్తున ఆదాయాన్ని తెచ్చిపెట్టే కీలక సంస్థలైన హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ పనితీరుపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చర్చించారు. ఈ రెండు సంస్థలు కేవలం భూముల కేటాయింపులకే పరిమితం కాకుండా, కొత్త ఆదాయ మార్గాలను అన్వేషించడంపై పూర్తి స్థాయిలో దృష్టి మిగతా 2లో..

# గ్రామీణ ఉపాధికి కొత్త చట్టం అమలు

పనిదినాలు 125కు పెంపు
నేటి నుంచి కొత్త ఉపాధి హామీ చట్టం అమల్లోకి
వంద రోజుల పనికి బదులు ఇక 125 రోజుల ఉపాధి
రోజువారీ కూలి రూ.300 నుంచి రూ.409 వరకు నిర్ణయం
సిక్కింలోని కొన్ని పంచాయతీలకు రూ.450 ప్రత్యేక వేతనం
21 రాష్ట్రాల్లో కనిష్ఠ కూలి రూ.300గా కేంద్రం నిర్ణయం
తెలంగాణలో రూ.308.. ఆంధ్రప్రదేశ్‌లో రూ.312 కూలి
దక్షిణ రాష్ట్రాల్లో వేతనాల పెంపు మూడు శాతం లోపే
కొన్ని ఉత్తర, ఈశాన్య రాష్ట్రాల్లో 15 శాతానికి పైగా పెంపు
కొత్త చట్టంతో వేతనాల సవరణకు కేంద్రం ఉత్తర్వులు



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్ చట్టం బుధవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ కొత్త చట్టం ప్రకారం గ్రామీణ కార్మికులకు కల్పించే పనిదినాలను మిగతా 2లో..

# రెండో విడత రైతు భరోసా విడుదల

మూడు ఎకరాల్లోపు రైతులకు పెట్టుబడి సాయం
రెండో విడతలో 10.68 లక్షల మందికి లబ్ధి
నేరుగా రైతుల బ్యాంక్ అకౌంట్లలోకి రూ.1,590 కోట్లు
వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటన
26.50 లక్షల ఎకరాలకు అందిన ఆర్థిక సాయం
తొలి విడతలో రెండు ఎకరాల్లోపు రైతులకు ఊరట
రూ.2,482 కోట్ల నిధులు పంచిన తెలంగాణ సర్కార్
మొత్తం 54.96 లక్షల మంది అన్నదాతలకు అండ

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

రాష్ట్రంలోని రైతులకు తెలంగాణ ప్రభుత్వం వరుసగా రెండో రోజు కూడా భారీ ఊరటనిస్తూ అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది. వానాకాలం సాగు పనులు ఊపందుకుంటున్న తరుణంలో అన్నదాతలకు పెట్టుబడి కష్టాలు రాకూడదనే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు భరోసా నిధుల విడుదలను వేగవంతం చేసింది. మంగళవారం నాడే మొదటి విడత మిగతా 7లో..




# టీఆర్ఎస్ పేరుపై ఉత్కంఠ

కవితకు చిక్కులు తప్పవా?
ఎన్నికల సంఘానికి వందలాది అభ్యంతరాలు
తెలంగాణ రక్షణ సేన పేరుపై కొనసాగుతున్న పరిశీలన
పేరును కేటాయించొద్దంటూ భారీ సంఖ్యలో వినతులు
ఆరు వందల నుంచి ఏడు వందల వరకు
అభ్యంతరాలు అందినట్లు సమాచారం
అధిక భాగం భారత్ రాష్ట్ర సమితి
నాయకులు, కార్యకర్తల నుంచే వినతులు
అభ్యంతరాలకు వివరణ ఇచ్చిన పార్టీ ప్రతినిధులు
మిగిలిన వినతుల ప్రతులు అందిస్తే
సమాధానం ఇస్తామన్న నాయకత్వం
ప్రతి అభ్యంతరాన్ని నిబంధనల ప్రకారం
పరిశీలిస్తున్న ఎన్నికల సంఘం
ఇరు వర్గాల వివరణల అనంతరం తుది నిర్ణయం
ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగుతున్నాయని పార్టీ వర్గాల వెల్లడి
త్వరలో అనుకూల నిర్ణయం వస్తుందనే ఆశాభావం






**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

తెలంగాణ రక్షణ సేన పేరుపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. కల్వకుంట్ల కవిత ఏర్పాటు చేసిన కొత్త రాజకీయ పార్టీకి టీఆర్ఎస్ అనే సంక్షిప్త పేరును కేటాయించే అంశం ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలనలో ఉంది. అయితే ఈ పేరును కేటాయించరాదంటూ పెద్ద ఎత్తున అభ్యంతరాలు ఎన్నికల సంఘానికి చేరినట్లు సమాచారం. తెలిసిన వివరాల ప్రకారం, టీఆర్ఎస్ పేరును కొత్త పార్టీకి ఇవ్వవద్దంటూ దాదాపు ఆరు వందల నుంచి మిగతా 2లో..

# రాముడి గుడిలోనే దొంగతనమా?

మోదీ, అమిత్ షాలపై జగ్గారెడ్డి ఆగ్రహం
అయోధ్య రామమందిరంలో
హుండీ డబ్బుల చోరీపై జగ్గారెడ్డి ఆగ్రహం
యూపీలో, కేంద్రంలో బీజేపీ
ఉన్నా దొంగతనం జరిగిందని మండిపాటు
ప్రజలకు మోదీ క్షమాపణ చెప్పాలని డిమాండ్

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

అయోధ్య శ్రీరామ మందిరంలో భక్తులు సమర్పించిన హుండీ డబ్బుల చోరీ ఘటనపై కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యూపీలోనూ, కేంద్రంలోనూ బీజేపీ ప్రభుత్వమే ఉన్నా, రామాలయ ట్రస్ట్ వారి పరిధిలోనే నడుస్తున్నా... ఈ దొంగతనం జరిగిందని ఆయన అన్నారు. ఈ చోరీపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా స్పందించకపోవడం దారుణమన్నారు. ఇన్నేళ్లుగా రాముడి పేరును కేవలం



# రెండో విడత రైతు భరోసా విడుదల

మొదటిపేజీ తరువాయి

కింద రెండు ఎకరాల లోపు భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతుల ఖాతాల్లో డబ్బులు వేసిన సర్కార్.. సరిగ్గా మరుసటి రోజైన బుధవారం నాటికి మూడు ఎకరాల లోపు భూమి కలిగిన రైతులకు కూడా నిధులు విడుదల చేసి వారి ముఖాల్లో ఆనందం నింపింది.

హైదరాబాద్ కేంద్రంగా బుధవారం జూలై 1న విడుదలైన ప్రభుత్వ సమాచారం ప్రకారం.. ఈ రెండో విడత రైతు భరోసా పంపిణీ ప్రక్రియ అత్యంత వేగంగా సాగింది. 2 ఎకరాల నుంచి 3 ఎకరాల వరకు సాగు భూమి కలిగి ఉండి, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులైన రైతులందరి బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా నిధులు చేరిపోయాయి. ఈ విడత ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10.68 లక్షల మంది రైతులకు నేరుగా ఆర్థిక సాయం అందింది. ఎలాంటి దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం ఏకంగా రూ.1,590.02 కోట్ల భారీ మొత్తాన్ని ఒకేసారి రైతుల ఖాతాల్లోకి జమ చేసింది. రైతు భరోసా పథకం రెండో విడత నిధుల జమ విజయవంతంగా పూర్తయినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారికంగా వెల్లడించారు. తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ రైతు సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విడతలో లబ్ధి పొందిన 10.68 లక్షల మంది రైతులకు చెందిన సుమారు 26.50 లక్షల ఎకరాల సాగు భూమిని లెక్కలోకి తీసుకుని, ఎకరాల ప్రాతిపదికన ఈ పెట్టుబడి సహాయాన్ని ప్రభుత్వం వారి చేతుల్లో పెట్టిందని మంత్రి స్పష్టం చేశారు. ఈ రెండో విడత పంపిణీ కంటే ముందే.. మంగళవారం తొలి విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అత్యంత చిన్న కారు రైతులకు రేవంత్ సర్కార్ అండగా నిలిచింది. రెండు ఎకరాల వరకు మాత్రమే సాగు భూమి ఉండి, ఆర్థికంగా ఇబ్బందులు పడే 44.27 లక్షల మంది రైతులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చింది. ఆ మొదటి విడతలోనే అత్యధిక సంఖ్యలో ఉన్న రైతులకు మేలు చేస్తూ ఏకంగా రూ.2,482.02 కోట్ల నిధులను వారి అకౌంట్లలో వేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుంది. తొలి విడత మరియు బుధవారం నాటి రెండో విడత నిధుల విడుదలను కలిపి చూస్తే తెలంగాణ ప్రభుత్వం కేవలం రెండు రోజుల్లోనే రికార్డు స్థాయిలో నిధుల పంపిణీ చేపట్టింది. ఈ రెండు విడతల ద్వారా రాష్ట్రంలోని మొత్తం 54.96 లక్షల మంది అన్నదాతలకు రైతు భరోసా సాయం అందినట్లయింది. వీరిందరి సాగు ఖర్చుల కోసం ప్రభుత్వం ఇప్పటివరకు ఖజానా నుంచి మొత్తం రూ.4,072.04 కోట్ల నిధులను విజయవంతంగా విడుదల చేసిందని వ్యవసాయ శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో తెలంగాణవ్యాప్తంగా సాగు పనులు ఊపందుకున్నాయి. విత్తనాలు కొనడానికి, ఎరువులు తెచ్చుకోవడానికి, పొలాలు దున్నడానికి రైతులకు తక్షణమే చేతిలో డబ్బులు అవసరమైన సమయం ఇది. ఇలాంటి కీలక తరుణంలోనే రేవంత్ సర్కార్ సరిగ్గా సమయానికి రైతు భరోసా డబ్బులను బ్యాంక్ అకౌంట్లలో జమ చేయడంతో రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది. ఈ పెట్టుబడి సాయం నేరుగా చేతికి అందడంతో వడ్డీ వ్యాపారుల దగ్గరకు వెళ్లే తిప్పలు తప్పాయని అన్నదాతలు సంతోషపడుతున్నారు. ఒకేసారి రాష్ట్రంలోని రైతులందరికీ ఒకే రోజు నిధులు విడుదల చేస్తే బ్యాంకింగ్ వ్యవస్థపై ఒత్తిడి పడి, సర్వర్లు నిలిచిపోవడం లేదా సాంకేతిక ఇబ్బందుల వల్ల సామాన్య రైతులకు ఇబ్బందులు ఎదురవుతాయని ప్రభుత్వం ముందుగానే ఊహించింది. అందువల్లనే రైతులకు ఎలాంటి తికమక లేకుండా, నిధుల పంపిణీ సులభంగా సాగేందుకు భూమి విస్తీర్ణం ఆధారంగా విడతల వారీగా ఈ సాయాన్ని విడుదల చేస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు. ఈ ప్రణాళిక వల్ల నిధుల బదిలీ ప్రక్రియ ఎక్కడా ఆగకుండా సజావుగా సాగుతోందన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్క రైతుకూ ప్రభుత్వం ప్రకటించిన నిబంధనల మేరకు పెట్టుబడి సాయం అందించి తీరుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు. ఇప్పటికే రెండు, మూడు ఎకరాల లోపు ఉన్న మెజారిటీ రైతుల ప్రక్రియ ముగిసిందని, ఇంకా మిగిలి ఉన్న మిగతా ఎకరాల రైతులకు కూడా ఇదే విధంగా దశలవారీగా, అత్యంత పారదర్శకంగా రైతు భరోసా నిధులు అకౌంట్లలో జమ చేసే పనులు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

# ఖజానా పెంపుపై సర్కార్ నజర్

మొదటిపేజీ తరువాయి

సారించాలని ఆదేశించారు. నగర విస్తరణ, పారిశ్రామికాభివృద్ధికి అనుగుణంగా వనరులను సమర్థవంతంగా సమీకరిస్తూ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఈ సంస్థల ఉన్నతాధికారులకు సూచించారు.

ప్రభుత్వానికి ప్రధాన వనరులుగా ఉన్న వాణిజ్య పన్నులు (కమర్షియల్ టాక్స్), ఎక్సైజ్ శాఖ, మైనింగ్ (గనుల) శాఖల నుంచి వస్తున్న రాబడిపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ఈ కీలక శాఖల్లో ఎక్కడా కూడా ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా, ఎలాంటి లీకేజీలు లేకుండా కచ్చితమైన నిఘా ఉంచాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పన్నుల వసూళ్లలో పారదర్శకత పెంచాలని, అక్రమాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాబడి పెంచే క్రమంలో ఎక్కడా రాజీ పడకూడదని తేల్చి చెప్పారు.

రాష్ట్ర ఆదాయాన్ని క్రమబద్ధీకరించడానికి మరియు వివిధ శాఖల మధ్య సమన్వయం పెంచడానికి ఒక ప్రత్యేక 'చేజింగ్ సెల్' ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సెల్ నిరంతరం ఆదాయ వనరుల పురోగతిని, పన్నుల వసూళ్లను పర్యవేక్షిస్తుందని తెలిపారు. నిధుల సమీకరణ, ఆదాయం పెంపుదల విషయంలో అధికారులు ఎలాంటి నిర్లక్ష్యాన్ని వీడాల్సిందేనని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని గట్టిగా హెచ్చరించారు. ప్రతి శాఖ తమకు అప్పగించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా నిజమైన లబ్ధిదారులకే సంక్షేమ ఫలాలు అందేలా సరికొత్త సాంకేతికతను ఉపయోగించాలని సీఎం నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత సహాయంతో లబ్ధిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అనర్హులను తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ నేరుగా వారి ఖాతాల్లోకే నగదు బదిలీ అయ్యేలా 'డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్' విధానానికి ఈ జాబితాను అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు. దీనివల్ల ప్రభుత్వ ధనం ఆదా అవ్వడంతో పాటు అవినీతికి తావుండదని పేర్కొన్నారు.

రాష్ట్ర ఆర్థిక ప్రణాళికలు ఎప్పుడూ ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. రాబోయే బడ్జెట్‌ను ఎలాంటి ఊహాజనిత అంకెలు, అంచనాలతో కాకుండా.. రాష్ట్ర ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు, వాస్తవ రాబడులను ఆధారంగా చేసుకుని 'వాస్తవిక బడ్జెట్'గా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అప్పుడే అనుకున్న పథకాలకు, పనులకు




నిధుల కొరత లేకుండా సజావుగా సాగుతుందని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖలకు అవసరమైన అన్ని రకాల సాంకేతిక, పరిపాలనాపరమైన సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు.

రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న వివిధ సాగునీటి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా బడ్జెట్ ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రధాన అడ్డంకిగా మారిన భూసేకరణ ప్రక్రియకు బడ్జెట్‌లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు, బాధితులకు సకాలంలో పరిహారం అందించి, పెండింగ్ పనులను వేగవంతం చేయడం ద్వారా ప్రాజెక్టుల ప్రయోజనాలను ప్రజలకు త్వరగా చేర్చవచ్చని అభిప్రాయపడ్డారు. సచివాలయంలో జరిగిన ఈ కీలక ఆర్థిక సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు మరియు పలు శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధికి, నిధుల సమీకరణకు ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు కింది స్థాయి వరకు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, లీకేజీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తామని మంత్రులు, అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు.

# రేవంత్.. చర్చకు నేను రెడీ.. డేట్, టైమ్ ఫిక్స్ చేయండి

మొదటిపేజీ తరువాయి

విమర్శలకే పరిమితమవుతున్నారని ఆరోపించారు. తెలంగాణను తానే పాలిస్తున్న సీఎం రాష్ట్రాన్నే విమర్శించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సంబంధాల అంశాన్ని ప్రస్తావిస్తూ.. ఢిల్లీలో తెలంగాణకు గౌరవం లేదని చెప్పే ముఖ్యమంత్రి అక్కడికి పదేపదే ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేంద్రం నుంచి పెద్దగా సహకారం లేకపోయినా రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని, సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచామని అన్నారు.

రాష్ట్ర అప్పుల విషయంలో కూడా ముఖ్యమంత్రి తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ అప్పులపై పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వమే సమాధానం ఇచ్చిందని, తమ ప్రభుత్వం చేసిన అప్పుల వివరాలు అధికారికంగా నమోదయ్యాయని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం పరిపాలనలో విఫలమవడం వల్లే గత ప్రభుత్వంపై నిరంతరం విమర్శలు చేస్తున్నారని అన్నారు. రైతు బంధు పథకంపై కూడా ముఖ్యమంత్రి అసత్యాలు మాట్లాడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. రైతులకు చెల్లించాల్సిన భారీ మొత్తాలు ఇంకా బకాయిగా ఉన్నాయని, వాటిని ఎప్పుడు చెల్లిస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ సవాల్ విసిరారు. ఏ అంశంపైనైనా, ఎక్కడైనా చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. టాపిక్, వేదిక ముఖ్యమంత్రి ఇష్టమని, తన ఆరోపణలను నిరూపించలేకపోతే తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించారు. అదే విధంగా సవాల్ చేసిన వ్యక్తి దానికి కట్టుబడి ఉండే ధైర్యం కూడా చూపించాలని అన్నారు. చివరగా సీఎం రాజకీయ భవిష్యత్తుపై వ్యాఖ్యానిస్తూ.. ప్రజల సమస్యలను విస్మరించి రాజకీయ ఆరోపణలకే పరిమితమైతే తీవ్ర రాజకీయ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని కేటీఆర్ హెచ్చరించారు.

# గ్రామీణ ఉపాధికి కొత్త చట్టం అమలు

మొదటిపేజీ తరువాయి

వంద రోజుల నుంచి 125 రోజులకు పెంచారు. అలాగే కొత్త చట్టం కింద చెల్లించే రోజువారీ కూలి రేట్లను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రకటించింది.

కొత్త నిబంధనల ప్రకారం రోజువారీ వేతనాన్ని కనిష్ఠంగా రూ.300, గరిష్ఠంగా రూ.409గా నిర్ణయించారు. సిక్కింలోని మూడు ప్రత్యేక పంచాయతీల్లో మాత్రం రోజుకు రూ.450 చొప్పున కూలి చెల్లించనున్నారు.

దేశంలోని 21 రాష్ట్రాల్లో రోజువారీ కూలి రూ.300గా నిర్ణయించారు. గుజరాత్, రాజస్థాన్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌తో పాటు పలు ఈశాన్య రాష్ట్రాలు ఈ జాబితాలో ఉన్నాయి.

తెలంగాణలో రోజువారీ కూలిని రూ.308గా, ఆంధ్రప్రదేశ్‌లో రూ.312గా నిర్ణయించారు. మహారాష్ట్రలో రూ.317, దాద్రా నగర్ హవేలీ, దమన్ దీవ్‌లలో రూ.340, తమిళనాడులో రూ.345, పుదుచ్చేరిలో రూ.347 చొప్పున చెల్లించనున్నారు. కర్ణాటకలో రూ.382, కేరళలో రూ.401, గోవాలో రూ.406 రోజువారీ కూలి అమల్లో ఉంటుంది.

వేతనాల పెంపులో రాష్ట్రాల మధ్య గణనీయమైన తేడా కనిపించింది. అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, బిహార్, ఝార్ఖండ్, అస్సాం, త్రిపుర, సిక్కిం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో గత ఉపాధి హామీ పథకంతో పోలిస్తే వేతనాలు 15 శాతానికి పైగా పెరిగాయి. అయితే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుల్లో పెంపు మూడు శాతం కంటే తక్కువగా ఉండటం గమనార్హం. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఉపాధి హామీ పథకం కింద వేతనాలను కేంద్ర ప్రభుత్వం సవరించలేదు. కొత్త చట్టాన్ని అమల్లోకి తీసుకురావడమే లక్ష్యంగా వేతనాల ప్రకటనను వాయిదా వేసింది. ఇప్పుడు కొత్త చట్టం అమల్లోకి రావడంతో తాజా వేతనాలను ప్రకటించింది. గతంలో చివరిసారిగా 2025 మార్చి 27న ఉపాధి కూలి రేట్లను కేంద్రం సవరించింది.



# టీఆర్ఎస్ పేరుపై ఉత్కంఠ

మొదటిపేజీ తరువాయి

ఏడు వందల వరకు అభ్యంతరాలు ఎన్నికల సంఘానికి అందాయి. వీటిలో అధిక భాగం భారత్ రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు, అనుచరులు పంపినవేనని సమాచారం. గతంలో ఇదే పేరుతో రాజకీయ ప్రస్థానం సాగిన నేపథ్యంలో, అదే పేరును మరో పార్టీకి కేటాయిస్తే ప్రజల్లో గందరగోళం నెలకొనే అవకాశం ఉందని వారు తమ అభ్యంతరాల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది.

మరోవైపు ఎన్నికల సంఘం నుంచి అందిన కొన్ని అభ్యంతరాలకు ఇప్పటికే తెలంగాణ రక్షణ సేన ప్రతినిధులు వివరణ ఇచ్చినట్లు సమాచారం. ఇంకా మిగిలిన అభ్యంతరాల ప్రతులను తమకు అందిస్తే వాటికీ సమగ్రంగా సమాధానం ఇస్తామని వారు ఎన్నికల సంఘానికి తెలియజేసినట్లు తెలిసింది.

అభ్యంతరాలు, వాటిపై ఇరు వర్గాలు సమర్పించిన వివరణలను పరిశీలించిన



అనంతరం ఎన్నికల సంఘం తుది నిర్ణయం తీసుకోనుంది. ప్రస్తుతం ఎన్నికల సంఘంతో ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగుతున్నాయని, నిబంధనలకు అనుగుణంగానే తమ దరఖాస్తు ఉందని, త్వరలోనే అనుకూల నిర్ణయం వెలువడుతుందనే ఆశాభావాన్ని తెలంగాణ రక్షణ సేన ప్రతినిధులు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

# రాముడి గుడిలోనే దొంగతనమా?

మొదటిపేజీ తరువాయి

రాజకీయాల కోసం, ఓటు బ్యాంక్ కోసమే బీజేపీ వాడుకుందని ఆయన విమర్శించారు. ఈ ఘటనపై విచారణకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎంపీల బృందాన్ని పంపనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అన్ని మతాలను గౌరవిస్తుందని, ఈ వైఫల్యానికి గాను ప్రధాని మోదీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఇదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న విమర్శలపై జగ్గారెడ్డి స్పందిస్తూ... కేటీఆర్ ప్రస్తుతం ఖాళీగా ఉండి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్ వంటి హామీలను



అమలు చేస్తూ పాలనలో బిజీగా ఉన్నారని చెప్పారు. కేటీఆర్ ఎన్ని విమర్శలు చేసినా రేవంత్ రెడ్డే సీఎంగా కొనసాగుతారని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# ప్రభుత్వ భూములు విక్రయిస్తే కఠిన చర్యలు: కాప్రా ఎమ్మార్వో మతిన్

జవహర్ నగర్, జులై 1 (ప్రజాస్వరం):

ప్రభుత్వ భూములు విక్రయించి అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని కాప్రా ఎమ్మార్వో మతిన్ హెచ్చరించారు. బుధవారం జవహర్ నగర్ లో వాళ్ళు అక్రమ నిర్మాణాలను ఎమ్మార్వో ఆదేశాల మేరకు ఆర్ఐ సత్యనారాయణ వికలాంగుల కాలనీలో 1రూమ్, చెన్నాపూర్ ప్రధాన చౌరస్తాలో షెట్టర్ అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను జేసీబీ సాయంతో కూల్చివేశారు. ప్రభుత్వ భూములు విక్రయించి ప్రజలను తప్పుదోవ పట్టించే వారిపై క్రిమినల్ చర్యలు తప్పవని, జవహర్ నగర్ లో ఎలాంటి కట్టడాలు చేపట్టరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




# కేటీఆర్ ను కలిసిన మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు

(ప్రజాస్వరం)మేడ్చల్:

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను బుధవారం మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమల తిరుపతి దర్శనం చేసుకున్న మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్ కేటీఆర్ నగరంలోని పార్టీ కార్యాలయంలో కలిసి స్వామి వారి ప్రసాదం అందజేశారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. మేడ్చల్ నియోజకవర్గం లో పార్టీ అభివృద్ధి పై భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్ లను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా (Sir) కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంపై బిఆర్ఎస్ నాయకులు చొరవ చూపి, ప్రజలకు అవగాహన కలిగిస్తూ, ఎలాంటి తప్పులు జరగకుండా చూస్తూ విజయవంతం అయ్యేలా చూడాలని బిఆర్ఎస్ నాయకులకు సూచించలన్నారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలవద్దకు తీసుకెళ్లి, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన పథకాలను గుర్తు చేయాలన్నారు.



# యూరియ అందుబాటులో ఉంచాలి : బీ ఆర్ ఎస్

**ప్రజాస్వరం, మనోహరాబాద్ :**

రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీ ఆర్ ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన వారు మాట్లాడుతూ కే సీ ఆర్ అధికారంలో సీఎం గా ఉండి రైతులకు చేసిన మేలు ఎవరు చేయరని రైతులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలని యాప్ ద్వారా యూరియా పంపిణీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ర్యాకల శేఖర్ గౌడ్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు పురం మహేష్ ముదిరాజ్, పర్కిబండ సర్పంచ్ మోతీబాయ్ లక్ష్మణ్ సింగ్, ఉప




సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు పంచమి రేణు కుమార్ , దండుపల్లి మాజీ ఉప సర్పంచ్ మహేందర్ గౌడ్, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ భిక్షపతి, కాళ్లకల్ మైనార్టీ సెల్ నాయకులు ఇర్ఫాన్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# బంజారా జాతి ఆధ్యాత్మిక గురువు సంత్ తపస్వి రామ్ రావ్....

**మెదక్ జూలై 01 (ప్రజా స్వరం)**

బంజారా జాతి అభ్యున్నతికి, వారి ఆత్మగౌరవానికి కృషి చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సంత్ తపస్వి రామ్ రావ్ మహారాజ్. అని మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు అన్నారు. మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండలంలోని ఔరంగాబాద్ తండ గేటు వద్ద శ్రీశ్రీశ్రీ తపతి రామ్ రావు మహారాజ్ ప్రేమ్ సింగ్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బంజారా (లంబాడా) జాతి అభ్యున్నతికి, వారి ఆత్మ గౌరవానికి కృషి చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సంత్ తపస్వి రామ్ రావ్ మహారాజ్ అని ఆయన తన జీవితాన్ని బంజారా సామాజిక, సాంస్కృతిక ప్రగతికి అంకితం చేశారన్నారు. మానవ బాధలను నివారించడానికి తనవంతు కృషి చేశారనీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్, శ్రీ రామ్ రావ్ మహారాజ్ విగ్రహ కమిటీ సభ్యులు, ఔరంగాబాద్ తాండా సర్పంచ్ కేతావత్ భూలి పుల్య నాయక్, స్కూల్ తాండా సర్పంచ్ ముడావత్ గోపాల్, ముడావత్ రాంజా నాయక్, కేతావత్ బధ్య నాయక్, కేతావత్ సూర్య నాయక్, లింగసంపల్లి తాండా సర్పంచ్ కేతావత్ శాంతి బాబు నాయక్, కేతావత్ పాండు, ధరావత్ మంగ్య, మలోత్ దేవుల, ముడావత్ చిన్య, తాండా నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# 70 ఏళ్ల చరిత్ర కలిగిన గుడిసె కూల్చివేత....

- **పునర్నిర్మాణం తో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్.....**

**మెదక్ జూలై 01 (ప్రజా స్వరం)**

మెదక్ మండలం మాచారం గ్రామంలో సుమారు 70 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రభుత్వ గుడిసె ను కూల్చివేయడం పై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అసెస్మెంట్ నంబర్-650తో ఉన్న ఈ ప్రభుత్వ గుడిసె ను గతంలో గ్రామ కచేరీ గా ఉపయోగించేవారని, అనంతరం గ్రామ ప్రజలు బస్టాండ్ గా వినియోగించుకున్నారని తెలిపారు. గ్రామ చరిత్రకు, సామాజిక అవసరాలకు ప్రతీకగా నిలిచిన ఈ ప్రభుత్వ ఆస్తిని ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేయడం వల్ల ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఈ గుడిసెతో తమ చిన్ననాటి జ్ఞాపకాలు ముడిపడి ఉన్నాయని, దానిని కూల్చివేయడం బాధాకరమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గుడిసె ధ్వంసంపై గతంలోనే పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. దీంతో గ్రామస్తులంతా కలిసి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ధ్వంసమైన ప్రభుత్వ గుడిసె ను యథాతథంగా పునర్నిర్మించడం తో పాటు ఈ ఘటన కు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





## ఆలయ నిర్మాణానికి 50వేల రూపాయల ఆర్థిక సహాయం

**జవహర్ నగర్, జూలై 1 (ప్రజాస్వరం)**

జవహర్ నగర్ లోని వికలాంగుల కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కోదండరామ,ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య 50వేల రూపాయల విరాళాన్ని బుధవారం ఆలయ కమిటీ అందజేశారు. ఈ సందర్భంగా మేకల కావ్య మాట్లాడుతూ భగవంతుని ఆలయ నిర్మాణం భాగస్వామి అవ్వడం సంతోషంగా ఉందన్నారు.50 వేల రూపాయలు విరాళాన్ని అందించినందుకు కమిటీ సభ్యులు మాజీ మేయర్ కావ్య కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జవహర్ నగర్ అధ్యక్షుడు సుధాకర్ చారి, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు భార్గవరామ్, ఆలయ కమిటీ సభ్యులు,స్థానికులు పాల్గొన్నారు.



## సంతోష్ నగర్ లో వృద్ధుడి హత్య నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

**జవహర్ నగర్, జూలై 1 (ప్రజాస్వరం):**

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధుడు దారుణ హత్యకు గురైన సంఘటన చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్ నగర్ సంతోష్ నగర్ కు చెందిన మడిగే దేవరాజు అలియాస్ ఉప్పరి దేవరాజు (83 )గత కొద్ది కాలంగా సంతోష్ నగర్ లోని ఒక ఇంట్లో ఉంటున్నారు. అతనికి ఐదుగురు కొడుకు లు వయసు మీద పడటంతో అతనికి రోజు కొడుకులు భోజనం, బాగోగులు చూసుకుంటున్నారు. బుధవారం అయితే తేదీ ఉదయం ఏడు గంటల సమయంలో దేవరాజు పక్క ఇంట్లో ఉండే రమేష్ అనే వ్యక్తి దేవరాజు కొడుకు ఉప్పరి ప్రభాకర్ దగ్గరికి వెళ్లి రాత్రి సుమారు ఒంటిగంట సమయంలో మీ నాన్న దేవరాజ్ ఇంటికి ఎవరో గుర్తుతెలియనివ్యక్తి వచ్చారని ఇంట్లో గొడవ జరిగింది అని చెప్పగా వెంటనే ప్రభాకర్ తన తండ్రి నివసిస్తున్న ఇంటికి వెళ్లి చూడగా దేవరాజు తన గదిలో నేలపై వెలలికల పడి ఉన్నాడు. అతని తల వెనుక భాగం గాయాలు గుర్తించాడు. పక్కనగల బెడ్ పై ఒక గుర్తు తెలియని వ్యక్తి పడుకొని ఉన్నాడు. అతన్ని ప్రభాకర్ పఎవరు నువ్వు ఎందుకు ఇక్కడ ఉందాం అని అడగగా అతను పొంతనలేని సమాధానం చెప్పడంతో పోలీసులకు సమాచారం అందిస్తారు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఎక్కడున్నా వ్యక్తిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. తన పేరు దేవా (30 ) అని తనది సిద్దిపేట అని రాత్రి ఇక్కడ పడుకోవడానికి వచ్చానని తెలిపినాడు. రాత్రి తాను ఇక్కడికి రాగా ఒక ముసలాయన లైట్ వేశాడని దాంతో కోపం వచ్చి పిడికిలి బిగించి పలుమార్లు తల మీద గుడి చంపినట్లు తెలిపారు. ప్రభాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దేవాను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.






## సింగరేణి అధికారుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి....

- **కోల్ ఇండియా అధికారులతో సమానంగా పిఆర్పి, వేతనలు సవరణ చేయాలి....**
- **మూడు రోజులుగా రిలే నిరాహార దీక్షలో సింగరేణి కోల్ మైన్స్ అధికారులు ...**

**మంచిర్యాల, 01 జులై ( ప్రజాస్వరం ప్రతినిధి )**

సింగరేణి వ్యాప్తంగా అధికారులు పిఆర్పి (పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే ) అమలు చేయడంతో పాటు కోల్ ఇండియాలో అధికారులకు పెరిగిన జీతాలను సింగరేణి అధికారులకు కూడా వెంటనే వర్తింపజేయాలనీ ఎస్టిపిపి ఏరియా సింగరేణి అధికారులు మూడు రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష పోరాటానికి సింగరేణి గుర్తింపు ఉన్న కార్మిక సంఘం సింగరేణి కలరీస్ యూనియన్ వర్కర్స్ సంఘీభావం తెలిపారు,బుధవారం ఎస్టిపిపి ఏరియాలో అధికారులు చేపట్టిన రిలే దీక్ష శిబిరం వద్దకు చేరుకొని సంఘీభావం తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి అధికారులకు గత రెండు సంవత్సరాలుగా రావాల్సిన పిఆర్పిని వెంటనే చెల్లించాలని కోరారు, అదేవిధంగా కోల్ ఇండియాలో అధికారులకు అమలు చేస్తున్న పే అప్ గ్రేడేషన్ ను సింగరేణి అధికారులకు కూడా వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు,199495 సంవత్సరంలో సింగరేణి సంస్థ తీవ్ర నష్టాలు కూరుకుపోయి బిఐఎఫ్ఆర్ పరిధిలోకి వెళ్లిన సమయంలో కార్మికులు, అధికారులు సమిష్టిగా కృషి చేసి సంస్థను లాభాల బాట పట్టించారాని గుర్తు చేశారు, ప్రస్తుతం సంస్థలు రాజకీయ జోక్యం జరిగిందని అందువల్ల సింగరేణి సంస్థకు గడ్డుపాలెం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు, భవిష్యత్తులో కూడా అధికారులు, కార్మికులు సమన్వయంతో పనిచేసి సంస్థను సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు, రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యం వెంటనే స్పందించి అధికారులకు పిఆర్పిని వెంటనే అమలు చేయాలని, అధికారులు పడుతున్న సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యే వరకు అధికారులు చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు పూర్తి మద్దతు అందరు తెలుపాలని కోల్ మైమ్స్ అధికారులు కోరారు, ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, డిప్యూటీ సెక్షన్ ఇంజనీర్ సిహెచ్ శ్యామల, ఎ ఆశా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టీ మోహన్ సింగ్, ఆర్ మహేష్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , ఎన్ మురళి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అధికారుల సంఘం,కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్, పలు సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# హార్దిక్ పాండ్య కోసం ఏడు ఐపీఎల్ జట్లు పోటీ? ముందంజలో సీఎస్‌కే

- ముంబైను పాండ్య వీడనున్నట్లు ప్రచారం
- అతణ్ని తీసుకునేందుకు ఫ్రాంచైజీలు పోటీ
- సీఎస్‌కేతో పాటు కేకేఆర్, రాజస్థాన్ రేసులో ఉన్నట్లు సమాచారం
- ఆర్‌సీబీ, హైదరాబాద్ మాత్రమే ఆసక్తి చూపడం లేదని నివేదిక

ప్రజాస్వరం:

ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య వచ్చే ఐపీఎల్ సీజన్‌కు ముందు జట్టును వీడే అవకాశాలపై ఊహాగానాలు జోరందుకున్నాయి. అతణ్ని ట్రాన్స్‌ఫర్ విండోలో దక్కించుకోవడానికి ఏకంగా ఏడు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపుతున్నాయని 'టైమ్స్ ఆఫ్ ఇండియా' కథనం వెల్లడించింది.
ఆ కథనం ప్రకారం.. చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) హార్దిక్‌ను తమ జట్టులోకి తీసుకునే రేసులో ముందంజలో ఉంది. సీఎస్‌కేకు కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) గట్టి పోటీ ఇస్తుండగా, రాజస్థాన్ రాయల్స్ కూడా తీవ్రంగా ప్రయత్నిస్తున్న జట్లలో ఒకటిగా పేర్కొంది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్ మినహా మిగతా అన్ని ఫ్రాంచైజీలు హార్దిక్‌పై ఆసక్తి కనబరుస్తున్నట్లు నివేదిక తెలిపింది.
2015లో ముంబై ఇండియన్స్‌తో ఐపీఎల్ కెరీర్ ప్రారంభించిన హార్దిక్ 2022లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా మారాడు. అనంతరం మళ్లీ ముంబై ఇండియన్స్‌కు తిరిగి వచ్చి కెప్టెన్సీ చేపట్టాడు. అయితే అతడి నాయకత్వంలో ముంబై గత మూడు సీజన్లలో పది, మూడు, తొమ్మిదో స్థానాల్లో నిలిచింది.
హార్దిక్ పాండ్య తన శిక్షణ కేంద్రాన్ని ముంబై నుంచి బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)కు శాశ్వతంగా మార్చుకున్నాడు. ప్రస్తుతం గాయం నుంచి కోలుకుంటున్న అతడు బెంగళూరు శివారులో నివాసం అద్దెకు తీసుకుని జాతీయ జట్టు లేదా ఐపీఎల్ లేని సమయంలో అక్కడే శిక్షణ కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.



# 40 ఏళ్ల నిరీక్షణకు తెర.. 1986 తర్వాత నాకౌట్‌లో మెక్సికో తొలి గెలుపు

- ఫిఫా వరల్డ్ కప్ నాకౌట్‌లో ఈక్వెడార్‌పై మెక్సికో 2-0తో ఘన విజయం
- 1986 తర్వాత నాకౌట్ దశలో మెక్సికోకు ఇదే తొలి గెలుపు
- తొలి అర్ధభాగంలోనే గోల్స్ చేసిన జూలియన్ క్వినోన్స్, రౌల్ జిమెనెజ్
- రౌండ్ ఆఫ్ 16కు అర్హత సాధించిన ఆతిథ్య జట్టు
- ఈ టోర్నీలో ఇప్పటివరకు ఒక్క గోల్ కూడా ఇవ్వకుండా మెక్సికో రికార్డు

ప్రజాస్వరం:



నాలుగు దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ, ఫిఫా ప్రపంచకప్ నాకౌట్ దశలో మెక్సికో చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ఈక్వెడార్‌ను 20 తేడాతో ఓడించి రౌండ్ ఆఫ్ 16లో అడుగుపెట్టింది. మెక్సికో సిటీలోని ప్రఖ్యాత అజ్టెకా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు అద్భుతమైన ప్రదర్శనతో అభిమానులను ఉర్రూతలూగించింది. 1986 తర్వాత ప్రపంచకప్ నాకౌట్ మ్యాచ్‌లో మెక్సికోకు ఇదే తొలి విజయం కావడం విశేషం. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఉరుములతో కూడిన వర్షం కారణంగా గంట ఆలస్యమైనప్పటికీ, స్టేడియంలోని 80,000 మందికి పైగా అభిమానుల ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. ఆరంభం నుంచే మెక్సికో దూకుడుగా ఆడింది. ఆట 22వ నిమిషంలో రాబర్టో అల్వరాడో అందించిన పాస్‌ను సద్వినియోగం చేసుకున్న జూలియన్ క్విన్యోన్స్, అద్భుతమైన గోల్‌తో మెక్సికోకు ఆధిక్యాన్ని అందించాడు. ఈ టోర్నమెంట్‌లో అతనికి ఇది మూడో గోల్. మరో 9 నిమిషాల తర్వాత, 31వ నిమిషంలో స్టార్ ప్లేయర్ రౌల్ జిమెనెజ్ మరో గోల్ చేసి మెక్సికో ఆధిక్యాన్ని 20కు పెంచాడు. అంతర్జాతీయ కెరీర్‌లో ఇది అతనికి 47వ గోల్.
తొలి అర్ధభాగంలోనే రెండు గోల్స్‌తో పటిష్ట స్థితిలో నిలిచిన మెక్సికో, రెండో అర్ధభాగంలో డిఫెన్స్‌పై దృష్టి సారించింది. ఈక్వెడార్ ఆటగాళ్లు గోల్ చేయడానికి చేసిన ప్రయత్నాలను సమర్థంగా అడ్డుకుంది. మరోవైపు మెక్సికో కెప్టెన్ సీజర్ మోంటెస్ కూడా గోల్ చేసే అవకాశాలను తృటిలో చేజార్చుకున్నాడు. ఆట చివరిలో అదనపు సమయంలో రిఫరీతో వాగ్వాదానికి దిగిన ఈక్వెడార్ డిఫెండర్ పియరో హిన్‌కాపీకి రెడ్ కార్డ్ చూపడంతో ఆ జట్టు 10 మంది ఆటగాళ్లతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది.
ఈ విజయంతో 1994 నుంచి వరుసగా ఏడు నాకౌట్ మ్యాచ్‌లలో ఓడిపోయిన పరంపరకు మెక్సికో ముగింపు పలికింది. 1986లో బల్గేరియాపై ఇదే అజ్టెకా స్టేడియంలో నాకౌట్ విజయం సాధించిన తర్వాత, మళ్లీ ఇన్నాళ్లకు మెక్సికో అదే ఘనతను పునరావృతం చేసింది. ఈ టోర్నీలో ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచ్‌లలో ఒక్క గోల్ కూడా ఇవ్వకుండా రికార్డు సృష్టించింది. 1990లో ఇటలీ తర్వాత ఈ ఘనత సాధించిన ఆతిథ్య జట్టుగా నిలిచింది. ఆదివారం అజ్టెకా స్టేడియంలో జరిగే రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో ఇంగ్లాండ్ లేదా డీఆర్ కాంగోతో మెక్సికో తలపడనుంది. ఈ చారిత్రక విజయంతో జట్టులో, అభిమానుల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపు అయింది.

# 30 బంతుల్లో సెంచరీ కొట్టగలననే నమ్మకం.. వైభవ్‌పై షెడ్గే కామెంట్స్

- వైభవ్ ఆత్మవిశ్వాసం చాలా అరుదైనదని షెడ్గే వ్యాఖ్య
- సున్నాకే ఔటైనా తర్వాతి మ్యాచ్‌లో విశ్వాసంతో ఆడతాడని ప్రశంస
- గత వైఫల్యాలను మరిచి స్వేచ్ఛగా ఆడటమే అతడి బలమని వ్యాఖ్య
- నేటి ఇంగ్లండ్ సిరీస్‌లో అవకాశం కోసం తీవ్రంగా సాధన చేసిన సూర్యవంశీ

ప్రజాస్వరం:

భారత జట్టులో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని ప్రత్యేక ఆటగాడిగా నిలబెట్టేది అతడి అసాధారణ ఆత్మవిశ్వాసమేనని సహచర ఆటగాడు సూర్యాంశ్ షెడ్గే ప్రశంసించాడు. ప్రతి బంతిని కొత్త అవకాశంగా చూస్తూ, గత వైఫల్యాలను అస్సలు మనసులో పెట్టుకోకుండా ఆడటమే వైభవ్ బలం అని చెప్పాడు.
ఇంగ్లండ్‌తో ప్రారంభమయ్యే టీ20 సిరీస్‌కు ముందు జియోహాట్‌స్టార్‌తో మాట్లాడిన షెడ్గే.. వైభవ్ ఆటతీరుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ''వైభవ్ మెంటాలిటీ అద్భుతంగా ఉంటుంది. అతడు బ్యాటింగ్‌ను నిజంగా ఆస్వాదిస్తాడు. అనవసరంగా ఎక్కువగా ఆలోచించడు. ఒక మ్యాచ్‌లో సున్నాకే ఔటైనా దాని ప్రభావం తర్వాతి మ్యాచ్‌పై ఉండదు. తర్వాతి మ్యాచ్‌లో 30 బంతుల్లోనే సెంచరీ కొట్టగలననే నమ్మకంతో బరిలోకి దిగుతాడు. అలాంటి ఆత్మవిశ్వాసం చాలా అరుదుగా కనిపిస్తుంది'' అని అన్నాడు.
గత బంతిలో ఏమైందో, గత మ్యాచ్‌లో ఎలా ఆడాడో అనే భారం మోసుకోకుండా.. ప్రస్తుతం ఉన్న క్షణంలోనే పూర్తి స్వేచ్ఛతో ఆడతాడని షెడ్గే తెలిపాడు. అదే వైభవ్‌ను ప్రత్యర్థులకు ప్రమాదకర బ్యాటర్‌గా మారుస్తోందని పేర్కొన్నాడు.
ఐర్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో వైభవ్‌కు తుది జట్టులో అవకాశం రాకపోయినా.. ఇంగ్లండ్ సిరీస్‌లో అవకాశం కోసం అతడు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నాడు. ఐపీఎల్ 2026లో తన దూకుడు బ్యాటింగ్‌తో ఇప్పటికే అందరి దృష్టినీ ఆకర్షించిన ఈ 15 ఏళ్ల యువ బ్యాటర్, భారత జట్టులో అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నాడు.



# శ్రీశాంత్‌కు భారీ ఊరట.. నిషేధం ఎత్తివేసిన కేసీఏ.. కానీ గట్టి వార్నింగ్!

- టీమిండియా మాజీ పేసర్ శ్రీశాంత్‌పై నిషేధాన్ని ఎత్తివేసిన కేసీఏ
- కేసీఏకు బేషరతుగా క్షమాపణ చెప్పడంతో సానుకూలంగా స్పందించిన బోర్డు
- సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగించారంటూ గతంలో మూడేళ్ల నిషేధం విధింపు
- భవిష్యత్తులో పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని గట్టి హెచ్చరిక
- కేరళ క్రికెట్ లీగ్‌లో పాల్గొనేందుకు శ్రీశాంత్‌కు మార్గం సుగమం

ప్రజాస్వరం:

టీమిండియా మాజీ ఫాస్ట్ బౌలర్, కేరళకు చెందిన ప్రముఖ క్రికెటర్ ఎస్. శ్రీశాంత్‌కు భారీ ఊరట లభించింది. అతనిపై విధించిన మూడేళ్ల నిషేధాన్ని కేరళ క్రికెట్ అసోసియేషన్ (కేసీఏ) రద్దు చేసింది. కేసీఏపై గతంలో తాను చేసిన వ్యాఖ్యలకు శ్రీశాంత్ బేషరతుగా క్షమాపణ చెప్పడంతో అసోసియేషన్ ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో శ్రీశాంత్, కేసీఏ మధ్య కొంతకాలంగా నడుస్తున్న వివాదానికి తెరపడినట్లయింది.
ఇవాళ జరిగిన కేరళ క్రికెట్ అసోసియేషన్ ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో (స్పెషల్ జనరల్ బాడీ మీటింగ్) ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల ద్వారా కేసీఏ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ గతేడాది కేరళ క్రికెట్ లీగ్ (కేసీఎల్) సీజన్‌కు ముందు శ్రీశాంత్‌పై కేసీఏ మూడేళ్ల నిషేధం విధించింది. ఈ చర్య వల్ల కేసీఏ ఆధ్వర్యంలో జరిగే ఎలాంటి కార్యకలాపాల్లోనూ, ముఖ్యంగా కేరళ క్రికెట్ లీగ్‌లో పాల్గొనే అవకాశం శ్రీశాంత్ కోల్పోయాడు.
అసోసియేషన్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ శ్రీశాంత్ తిరువనంతపురం కోర్టును ఆశ్రయించాడు. అయితే, అతని పిటిషన్‌ను కోర్టు కొట్టివేయడంతో నిషేధం కొనసాగింది. న్యాయస్థానంలో చుక్కెదురు కావడంతో శ్రీశాంత్ తన వైఖరిని మార్చుకుని, తాను చేసిన వ్యాఖ్యలపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కేసీఏకు అధికారికంగా బేషరతు క్షమాపణ లేఖను సమర్పించాడు.
ఈ క్షమాపణ లేఖపై ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. శ్రీశాంత్ పశ్చాత్తాపాన్ని పరిగణనలోకి తీసుకున్న సభ్యులందరూ ఏకగ్రీవంగా నిషేధాన్ని ఎత్తివేయడానికి అంగీకరించారు. ఈ నిర్ణయంతో శ్రీశాంత్‌కు ఊరట కల్పించినప్పటికీ, కేసీఏ ఒక గట్టి హెచ్చరిక జారీ చేసింది. భవిష్యత్తులో సంస్థ ప్రతిష్ఠకు నష్టం కలిగించేలా ప్రవర్తించినా లేదా బహిరంగ వ్యాఖ్యలు చేసినా తీవ్రమైన క్రమశిక్షణా చర్యలు తప్పవని స్పష్టం చేసింది.
ఈ నిర్ణయంతో కేరళ క్రికెట్ లీగ్ సీజన్3లో ఏరీస్ కొల్లం సెయిలర్స్ జట్టుకు సహ యజమానిగా శ్రీశాంత్ కొనసాగేందుకు మార్గం సుగమమైంది. అతని భాగస్వామ్యంపై నెలకొన్న సందేహాలన్నీ తొలగిపోయాయి. ఈ పరిణామం కేరళ క్రికెట్ చరిత్రలో ఒక ముఖ్యమైన క్రికెటర్, రాష్ట్ర క్రికెట్ బోర్డు మధ్య ఉన్న సుదీర్ఘ వివాదానికి ముగింపు పలికింది. అదే సమయంలో క్రీడాకారులు, భాగస్వాములందరూ క్రమశిక్షణతో మెలగాలని, కేరళ క్రికెట్ గౌరవాన్ని కాపాడాలని కేసీఏ మరోసారి స్పష్టం చేసింది.



# టీ20ల్లో కొత్త రారాజు ఇషాన్ కిషన్.. టెస్టుల్లో బూమ్రా టాప్

- అభిషేక్ శర్మను వెనక్కి నెట్టి టీ20ల్లో నంబర్ 1 బ్యాటర్‌గా ఇషాన్ కిషన్
- టెస్టుల్లో తొలిసారి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్న ట్రావిస్ హెడ్
- టెస్ట్ బౌలింగ్‌లో నంబర్ 1గా తన స్థానాన్ని పదిలం చేసుకున్న బూమ్రా
- టీ20 ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శనే ఇషాన్ ఎదుగుదలకు ప్రధాన కారణం
- టెస్ట్ ఆల్‌రౌండర్లలో మూడో స్థానంతో కెరీర్ ముగించిన బెన్ స్టోక్స్

ప్రజాస్వరం:

ఐసీసీ తాజాగా విడుదల చేసిన ప్లేయర్ ర్యాంకింగ్స్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. భారత యువ వికెట్ కీపర్‌బ్యాటర్ ఇషాన్ కిషన్, తన సహచర ఆటగాడు అభిషేక్ శర్మను వెనక్కి నెట్టి టీ20 ఫార్మాట్‌లో ప్రపంచ నంబర్ 1 బ్యాటర్‌గా అవతరించాడు. దాదాపు ఏడాదిపాటు అగ్రస్థానంలో కొనసాగిన అభిషేక్ శర్మ ఆధిపత్యానికి ఇషాన్ తెరదించాడు. మరోవైపు టెస్ట్ ఫార్మాట్‌లో ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ ట్రావిస్ హెడ్ తన కెరీర్‌లో తొలిసారి నంబర్ 1 ర్యాంకును కైవసం చేసుకున్నాడు.
నేడు ఐసీసీ ప్రకటించిన ఈ ర్యాంకింగ్స్‌లో ఇషాన్ కిషన్ తన కెరీర్‌లోనే అత్యుత్తమ రేటింగ్ పాయింట్లను సాధించాడు. ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో అతను కనబరిచిన అద్భుతమైన ఫామ్ ఈ ఘనతకు కారణమైంది. ఆ టోర్నీలో ఇషాన్ దాదాపు 200 స్ట్రైక్ రేట్‌తో 317 పరుగులు సాధించాడు. ముఖ్యంగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' ప్రదర్శనతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ప్రస్తుతం ఇషాన్‌కు, రెండో స్థానానికి పడిపోయిన అభిషేక్ శర్మకు మధ్య కేవలం ఏడు రేటింగ్ పాయింట్ల తేడా మాత్రమే ఉంది. ఈ ఘనతతో విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, అభిషేక్ శర్మల తర్వాత టీ20ల్లో నంబర్ 1 ర్యాంకు సాధించిన నాలుగో భారత ఆటగాడిగా ఇషాన్ కిషన్ రికార్డు సృష్టించాడు.
టీ20 ర్యాంకింగ్స్‌లో ఇతర ఆటగాళ్లు కూడా తమ స్థానాలను మెరుగుపర్చుకున్నారు. ఐర్లాండ్ కెప్టెన్ లోర్కాన్ టక్కర్ నాలుగు స్థానాలు ఎగబాకి 77వ ర్యాంకుకు, రాస్ అడైర్ ఆరు స్థానాలు మెరుగుపరుచుకుని 84వ ర్యాంకుకు చేరుకున్నారు. బౌలింగ్ విభాగంలో ఐర్లాండ్ సీమర్ మాథ్యూ హంఫ్రీస్ ఒక స్థానం మెరుగై 25వ ర్యాంకు సాధించాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో భారత ఆటగాడు శివమ్ దూబే మూడు స్థానాలు ఎగబాకి ఏడో స్థానంలో నిలిచాడు.




టీ20 ఫార్మాట్‌లోనే కాకుండా టెస్ట్ ర్యాంకింగ్స్‌లోనూ భారీ మార్పులు జరిగాయి. న్యూజిలాండ్‌తో జరిగిన నాటింగ్‌హామ్ టెస్టులో ఇంగ్లండ్ ఆటగాళ్లు హ్యారీ బ్రూక్, జో రూట్ విఫలం కావడంతో ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ నంబర్ 1 స్థానానికి చేరాడు. దీంతో బ్రూక్ రెండో స్థానానికి, రూట్ రెండు స్థానాలు దిగజారి మూడో స్థానానికి పడిపోయారు. ఇదే సమయంలో భారత పేస్ గుర్రం జస్ప్రీత్ బూమ్రా, న్యూజిలాండ్ బౌలర్ మాట్ హెన్రీని వెనక్కి నెట్టి టెస్ట్ బౌలింగ్‌లో తిరిగి ఏకైక నంబర్ 1గా తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు.
ఇంగ్లండ్‌పై న్యూజిలాండ్ విజయం ఆ జట్టు ఆటగాళ్ల ర్యాంకులపై సానుకూల ప్రభావం చూపింది. బ్యాటింగ్ విభాగంలో రచిన్ రవీంద్ర ఏడో స్థానానికి, డారిల్ మిచెల్ 11వ స్థానానికి, డెవాన్ కాన్వే 15వ స్థానానికి చేరుకున్నారు. మరోవైపు అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్, తన కెరీర్‌ను టెస్ట్ ఆల్‌రౌండర్ల జాబితాలో మూడో స్థానంతో ముగించడం విశేషం. శ్రీలంకపై అద్భుత ప్రదర్శన కనబరిచిన వెస్టిండీస్ పేసర్లు షమర్ జోసెఫ్ (14వ ర్యాంకు), కెమర్ రోచ్ (17వ ర్యాంకు) కూడా తమ ర్యాంకులను మెరుగుపరుచుకున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502036. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502036,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2007/18184, CELL : 8008609999